'మనూ' ఐటీఐలో ఖాళీ సీట్ల భర్తీకి అడ్మిషన్ కౌన్సెలింగ్

దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 18 చివరి తేదీ

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని ఐటీఐ కేంద్రంలో ఖాళీగా ఉండే సీట్ల భర్తీకి అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఐటీఐ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ అర్షియా ఆజమ్ గురువారం తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించడానికి గడువు ఈ నెల 18వ తేదీ అని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 'మనూ'వెబ్‌సైట్‌ను సందర్శించాలని, దరఖాస్తును కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సెలింగ్‌ను ఈ నెల 20వ తేదీ ఉదయం 9.30 గటల నుంచి గచ్చిబౌలిలోని ఉర్దూ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఐటీఐ కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఐటీఐ కార్యాలయాన్ని స్వయంగా లేదా టెలిఫోన్ ద్వారా ఫోన్‌నెంబర్ 040-23008428 లేదా సెల్‌ఫోన్ 9440692452లో సంప్రదించాలని కోరారు.

నేడు లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

రాయదుర్గం: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గంలో వెలసిన లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక అభిషేకం, సాయంత్రం 6 గంటలకు హోమం నిర్వహిస్తారు. కాగా అభిషేకం అనంతరం ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు వరలక్ష్మీవ్రతం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

బీకేఎన్‌క్లేవ్ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్: మౌలిక వసతుల కల్పనకు ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని బీకేఎన్‌క్లేవ్ కాలనీలో అధికారులు, కాలనీవాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఏఈ సంతోష్, ఎస్ఆర్‌పీ కనకరాజు, కురుమయ్య, శ్రీనివాస్, లింగయ్య, నవీన్, బీకేఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఏఎంసీ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పద్మ, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనుల పరిశీలన



ఎస్‌టీపీ పైప్‌లైన్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్: ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తీశ్రీనగర్ కాలనీ నుంచి శాంతినగర్ కాలనీ రోడ్డులో ఎస్‌టీపీ పైపులైన్ మరమ్మతు పనులను జలమండలి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్‌టీపీ పైప్‌లైన్ మరమ్మతు పనుల్లో జాప్యం వహించకుండా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా డ్రైనేజీ పైప్‌లైన్‌లో చెత్తాచెదారాన్ని తొలగించి సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, వర్క్ ఇన్‌స్పెక్టర్ కిష్టప్ప, నాయకులు రఘునాథ్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, అక్బర్‌ఖాన్, నరేందర్ బల్లా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

కూకట్‌పల్లి: నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప నేడు ఒక్క మంచి పని కూడా జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పుడుతున్నారని గుర్తు చేశారు.

సుందరీకరణ ఊసేది?



మల్లయ్యకుంట చెరువులోకి కాలనీల నుంచి చేరుతున్న మురుగు

- అస్తవ్యస్తంగా మల్లయ్యకుంట చెరువు
- గతంలో తూతూమంత్రంగా పనులు
- ఎఫ్‌టీఎల్ ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

చందానగర్: చెరువులు, కుంటల సుందరీకరణకు జీహెచ్ఎంసీ ప్రత్యేక నిధులను కేటాయించి పనులు చేపడుతోంది. చందానగర్‌లోని పలు చెరువులు సుందరీకరణ పనులు పూర్తికావొచ్చినా, మరికొన్ని చెరువులను కనీసం పట్టించుకోవడం లేదు. మల్లయ్యకుంట చెరువు చుట్టుపక్కల ఉన్న పలు కాలనీల వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్నా ఈ చెరువు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నామమాత్రంగా మల్లయ్యకుంటను అభివృద్ధి చేసి మమ అనిపించారు. దానికి తోడు కుంట చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది. ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రహరీ నిర్మించుకొని కార్లు, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తూ కబ్జాకు యత్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుంట చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, పూర్తిస్థాయిలో సుందరీకరణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువు వద్ద చేపట్టాల్సిన పనులు..

- మల్లయ్య కుంట చెరువు వద్ద అసంపూర్తిగా ఉన్న సుందరీకరణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి. చెరువులోకి మురుగు చేరకుండా ప్రత్యేక పైప్‌లైన్‌లో వెళ్లేలా చూడాలి. అసంపూర్తిగా ఉన్న వాకింగ్ ట్రాక్‌కు మరమ్మతులు చేపట్టాలి.
- ఇరిగేషన్ అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి. చెరువులో ఉన్న చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడానికి చర్యలు చేపట్టాలి.
- ప్రతిరోజూ చెరువు సంరక్షణ కోసం సిబ్బందిని నియమించి, చెరువులో భవన నిర్మాణాల వ్యర్థాలు వేయకుండా చూడాలి.
- చెరువు కట్టపై వృద్ధుల కోసం బెంచీలు ఏర్పాటు చేయాలి. చిన్నారులు, మహిళలకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఏర్పాట్లు చేయాలి. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలి. కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.



మల్లయ్యకుంట చెరువు చుట్టూ ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలం



అసంపూర్తిగా వాకింగ్ ట్రాక్

సుందరీకరణ పనులు ప్రారంభించాలి



చందానగర్‌లోని మల్లయ్యకుంట చెరువులో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలి. కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా అభివృద్ధి చేయాలి.

– బ్రహ్మచారి, స్థానికుడు

ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలి



హుడా కాలనీకి ఆనుకొని ఉన్న మల్లయ్యకుంట చెరువు ఫెన్సింగ్ చుట్టూ ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారు. వారిపై చట్టరీత్యా వెంటనే చర్యలు తీసుకోవాలి.

– సుభాష్, స్థానికుడు

పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం

పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ



శానిటేషన్ కార్మికులకు పీపీఈ కిట్లను పంపిణీ చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, జోనల్ కమిషనర్

శేరిలింగంపల్లి: కరోనా వంటి పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ తెలిపారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర మరువలేనివని అన్నారు. వారి వేతనాలు పెంచడమే కాకుండా ఆరోగ్యం, రక్షణ తమ బాధ్యత అని పారిశుద్ధ్య, ఎంటమాలజీ సిబ్బందికి రెయిన్ కోట్, మాస్కులు, షూస్, హాండ్ గ్లౌస్‌లు, కొబ్బరి నూనె, సబ్బులు వంటి 11 వస్తువులతో కూడిన పీపీఈ కిట్లను అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఏఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణరావు, రాజుయాదవ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



మియాపూర్: మెకానిక్‌గా పనిచేస్తున్న వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని లాలాపేట్ సత్యనగర్ కాలనీకి చెందిన పి. వెంకటేశ్వర్లు(47) నగరంలోని రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గురువారం మియాపూర్‌లోని మెట్రోస్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై రాణిగంజ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆగిపోయింది. వెంకటేశ్వర్లు ఉదయం ఆ బస్సును రిపేర్ చేస్తుండగా అనారోగ్యంగా ఉందని డ్రైవర్, కండక్టర్లకు తెలిపారు. దీంతో వారు ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా మధ్యలోనే అతను మృతి చెందాడు. ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమగ్ర అభివృద్ధే ధ్యేయం


- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ
- చందానగర్ డివిజన్ పరిధిలో రూ.3.33 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు కార్పొరేటర్‌తో కలిసి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

చందానగర్: శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని సుమారు రూ.3.33 కోట్లతో వరద నీటి కాల్వ, పార్కుల ప్రహరీ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని మంజీరా పైప్‌లైన్ రోడ్డు, శివాజీనగర్, భవానిపురం కాలనీ, వీకర్ సెక్షన్, శంకర్‌నగర్, కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్, ఇక్రిశాట్ కాలనీ, దీప్తిశ్రీనగర్, అర్జున్‌రెడ్డి కాలనీల్లో సీసీరోడ్లు, వరదనీటి కాల్వ, పార్కుల ప్రహరీ నిర్మాణాల పనులు చేపడుతామన్నారు. ప్రజల సంక్షేమం, కాలనీ అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ.3.33 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పార్కులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించాలన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని కాలనీల్లో పార్కులను అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు దాటాలంటే నరకమే..



ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్న స్థానికులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని బీరంగూడ, అశోక్‌నగర్, వినాయకనగర్ కాలనీల వద్ద జాతీయ రహదారిని దాటేందుకు సీనియర్ సిటిజన్‌లు, మహిళలు, చిన్నారులు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అనేక ఏళ్లు ఈసమస్య ఉన్నప్పటికీ పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు అశోక్‌నగర్, బీరంగూడ చౌరస్తా వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారు. హామీ నేటికి అమలుకు నోచుకోవడం లేదు. రోడ్డు దాటే వారి కోసం అధికారులు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. రెడ్‌లైట్ పడినప్పటికీ వాహనదారులు ఆగకుండా వేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. దీంతో ప్రజలు జాతీయరహదారిని దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 నిమిషాల వరకు ప్రమాదకరంగా రోడ్డు డివైడర్‌పై నిలబడుతున్నారు. దీని కారణంగా నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కనీసం ఉదయం, సాయంత్రం రద్దీ సమయంలో ట్రాఫిక్ సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నూతనంగా ప్రారంభమైన ఫ్లైఓవర్ కారణంగా వాహనదారులు మీతిమిరిన వేగంగా ప్రయాణిస్తున్నారు. జాతీయ రహదారిని దాటాలంటే ప్రాణాలు ఎక్కడా గాలిలో కలిసి పోతాయేనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

కొండాపూర్ ఆపరేషన్స్ డీఈ శ్యామ్‌కుమార్



రాజీవ్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

గచ్చిబౌలి: ఫిర్యాదుల్లో భాగంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కొండాపూర్ ఆపరేషన్స్ డీఈ శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్‌లోని వైట్‌ఫీల్డ్ సెక్షన్ రాజీవ్‌నగర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్నారు. ప్రజలతో మమేకం కావడంతో వారు వాస్తవంగా ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యుత్ అధికారుల చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ కమలాకర్, ఏఈ కిషోర్, ఇతర విద్యుత్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి 10 నిమిషాలకో బస్సు సౌకర్యం

10హెచ్-కొండాపూర్-సికింద్రాబాద్ ఆర్డినరీ బస్సు



కొండాపూర్-సికింద్రాబాద్ మధ్య నడిచే ఆర్డినరీ బస్సు

రాయదుర్గం: కొండాపూర్ నుంచి సికింద్రాబాద్ వరకు ఉన్న రూట్లో 10 హెచ్ నెంబర్ ఆర్డినరీ బస్సు నడుస్తోంది. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో నుంచి ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ రూట్లో బస్సును నడిపిస్తున్నారు. ఈ బస్సు కొండాపూర్, కొత్తగూడ, జయభేరి, హైటెక్స్, హైటెక్‌సిటీ, మాదాపూర్, యూసుఫ్ గూడచెక్‌పోస్ట్, కృష్ణకాంత్‌పార్కు, ఎస్ఆర్ నగర్, మైత్రివనం, అమీర్‌పేట్, బేగంపేట ప్రకాశ్‌నగర్, పోలీస్‌లైన్, ప్యారడైజ్ మెట్రో స్టేషన్, ప్యాట్నీ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకున్న రూట్‌లో నిత్యం ఈ బస్సును నడుపుతున్నారు. ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఈ రూట్లో ప్రతి పది నిమిషాలకో బస్సును నడిపిస్తున్నారు. కొండాపూర్ నుంచి మొదటి బస్సు 4.52 గంటలకు ప్రారంభమవుతుంది. చివరి బస్సు 21.50 గంటలకు బయలుదేరుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి ప్రయాణికులను కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలపై అధికారుల పర్యటన



విద్యుత్ సమస్యలపై వినియోదారుల నుంచి తెలుసుకుంటున్న విద్యుత్ చీఫ్ ఇంజనీర్ పాండ్య, ఏడీఈ ఆదినారాయణ, ఏఈ, సిబ్బంది

చందానగర్: విద్యుత్ సమస్యలపై వినియోగదారులు నేరుగా విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ ఎల్. పాండ్య, చందానగర్ సబ్ డివిజన్ ఏడీఈ ఆదినారాయణలు పేర్కొన్నారు. గురువారం చందానగర్ సబ్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్‌లో విద్యుత్ సీఎండీ ఆదేశాలతో కాలనీల్లో పర్యటించి వినియోదారుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ కాలనీలు, బస్తీల్లో విద్యుత్ సమస్యలు ఉన్నా (ఓల్టేజ్, ఫేజ్‌లు పోవడం, సరఫ000రా)లో అంతరాయం తదితర సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తే తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ పర్యటనలో ఏఈ ఇంద్రసేనారెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్, హఫీజ్‌పేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉంటే...:

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (చందానగర్): 87124 69629

అసిస్టెంట్ ఇంజనీర్ (హఫీజ్‌పేట్): 87124 69636

ఫ్యూజ్ ఆఫ్ కాల్ (హఫీజ్‌పేట్): 87124 69657

జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో నినాదాలు చేస్తున్న మహిళలు

చందానగర్: జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో ఆధ్వర్యంలో గురువారం మహిళ సంక్షేమ కేంద్రం తరఫున చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేనేత నిపుణులు ముళ్లపూడి సుధారాణి హాజరై మాట్లాడుతూ.. చేనేత వస్త్రాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. చీరలు నేసే క్రమంలో చేనేత కార్మికుల నైపుణ్యతని, శ్రమని గురించి వివరించారు. ఆరోగ్యం, మన్నిక, అందం, సున్నితత్వం కలిగిన చీరలు మహిళలను ఆకట్టుకున్నాయన్నారు. అనంతరం సంక్షేమ కేంద్రం విద్యార్థినులు వృద్ధాశ్రమ మహిళలు సుమారు 100 మంది ఫౌండేషన్‌లో ర్యాలీ నిర్వహించి చేనేతను కాపాడుకుందాం, చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉష పిజే చంద్రశేఖర్, డాక్టర్ ప్రతిభ, కల్పన జోషభట్ల, వంకా లక్ష్మి, ఆరుట్ల మమత, లలిత, డాక్టర్ బీవీ విజయలక్ష్మి, డాక్టర్ కూనంనేని రజని, డాక్టర్ అరుణ, మంజరి, మెహర్ ఫాతిమా, విజయ నర్సింగ్, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాలు శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు

అంగన్‌వాడీ కేంద్రాల సూపర్‌వైజర్ జ్యోతి



మాదాపూర్‌లోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వద్ద తల్లిపాల వారోత్సవాలను నిర్వహించిన సిబ్బంది

రాయదుర్గం: తల్లిపాలు శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, బిడ్డకు తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతీతల్లికి అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కేంద్రాల శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ జ్యోతి సూచించారు. గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు, తల్లి, శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయనే అంశాన్ని ప్రతీ ఒక్క తల్లికి, ముఖ్యంగా గర్భిణులకు అవగాహన కల్పించాలని కోరారు. తల్లిపాలపై అవగాహన కల్పించడానికే ఈ వారోత్సవాలను ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, శివలత, శాంతాబాయి, మౌనిక, రాధికతో పాటు పలువురు తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

బిడ్డ మానసిక అభివృద్ధికి తల్లిపాలు

మాదాపూర్: తల్లిపాలు బిడ్డకు మానసిక అభివృద్ధికి సహకరిస్తాయని గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి తెలిపారు. మాదాపూర్‌లోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఆగస్టు మొదటి వారం ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లికి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్, ఓవరీ క్యాన్సర్ ప్రమాదం నుంచి కాపాడుతాయన్నారు. బిడ్డకు పోషకాహారంతో కూడిన పూర్తి ఆహారం లభిస్తుందన్నారు. ఇమ్యూనిటీ మెరుగుపడుతుందన్నారు. దయారియా, శ్వాసకోశ వ్యాధులు తక్కువగా వస్తాయన్నారు. మానసిక అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేరం పృథ్వీ, పీడియాట్రిక్స్ డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ జనార్దన్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రాయదుర్గం: గోపన్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ జ్యోతి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462